# కళ్యాణి - కామితార్థ ప్రదాయినీ!

కొండముది శ్రీరామచంద్రమూర్తి

పాండు వర్ణ సంశోభితాలైన ముగ్గ మేఘాలు ప్రసవవేదనతో ప్రకృతిని కరుణాప్లావితం చేస్తున్న ఓ శ్రావణ శుక్రవారం నాటి సాయంత్రం - నలుగురు పేరంటాళ్ళు నవ్వుకుంటూ త్రోసుకుంటూ, గాజుల గలగలలతో పసుపు కుంకుమలతో శోభించిన శనగలతో ఆయింటినుంచి యీ యింటికి అడుగు వేసే సమయాన—

శ్రీమన్నారాయణ ఒంటరిగా ఇంటి ముందువున్న అరుగుమీద కాళ్ళు ముడుచుకు కూచుని, ఆందోళనతో అవమానంతో బాధతో తనమీద తనకే అసహ్యంతో, ఇంటిలోపలకు ఒకసారీ బయట కరిగి పోతున్న నీడలవేపు ఒకసారీ, పిచ్చిగా, అనాలోచితంగా చూస్తూ వెల వెల బోతున్నాడు.

లోపలనుంచి హృదయవిదారకమైన ఆర్తనాదం వుండీ, వుండి "ఎట్లా తల్లీ! ఇప్పుడే ధైర్యంగా వుండాలి. అన్నింటికీ ఆ శ్రీమన్నారాయణుడే వున్నాడు. ఏం భయం లేదు. డాక్టరుకు కబురు పంపించమంటావా?" అంటున్న వణికిపోతున్న ఒక ముసలిగొంతుక, ధైర్యం చెబుతున్నట్లుగా.

"ఊ...హూ...వద్దు" అంత బలహీనమైన మూలుగులోనూ స్పష్టంగా అసమ్మతి. శ్రీమన్నారాయణ కళ్ళు తుడుచుకున్నాడు పైమీద కండువాతో. అట్లా భుజంమీది కండువాను చేతిలోకి తీసుకోడంలో చినిగిన చొక్కా బయటపడింది. చిరిగిన చొక్కాను చూసి, సానుభూతిని చూపిస్తున్నట్లున్న ఖాళీజేబు. తనలో తను మందంగా నవ్వుకుని కండువాను మళ్ళీ భుజంమీదకు వేసుకున్నాడు. మధ్యతరగతి గౌరవం మళ్ళీ ప్రాణం పోసుకుంది.

లోపలినుంచి బాధతో కూడిన మూలుగు మరిమరీ ఎక్కువౌతోంది. ఎదురింటి వారి రేడియోలో సుఖమూ, దుఃఖమూ కలిపిన ఏదో భావం తెలియని సంగీతం. నీడలు క్రమేపి పొడుగు సాగుతున్నాయి. ఎదురింటి ఎర్రగన్నేరు చెట్టు నిద్ర కుపక్రమిస్తోంది. దూరంగా, అనంతమైన శూన్యంలోంచి మాయాభరితమైన ప్రకృతిలోకి వస్తున్నదో తెల్లని పావురం.

"అబ్బాయ్! అమ్మాయ్ మరీ కష్టపడుతోందిరా. డాక్టరు అవసరం వుంటుందేమో." నారాయణ యాంత్రికంగా తలూపాడు. అరుగుమీదనుండి క్రిందికి దిగి, రెండడుగులు ముందుకు వేశాడు. మళ్ళీ ఆగిపోయాడు. అతనిని చూచి అతనికే నవ్వు వచ్చింది. జాలికలిగింది. "ఎందుకు వెళ్తున్నట్లు నేను? ఏం సాధించగలనని? ఆ డాక్టరుకు ఇవ్వవలసిన ఫీజు సంగతి తరువాత ఆలోచించుకోవచ్చు. ముందు ఆయనను యింటికి తీసుకురావడానికయినా దగ్గర చిల్లరడబ్బులు లేవే."

తన వ్యర్థత్వం తాను తెలుసుకున్న అతను అప్పటికే ఆసందు చివరికి వచ్చేశాడు. ఎదురుగా శివాలయం. మహాదేవునికి అప్పుడే అలంకారం పూర్తిచేసినట్లుంది. ఒకానొక మహాకార్యార్థం నియోగింపబడినవానిలా కన్పిస్తున్నాడు. శ్రీమన్నారాయణ అనుకోకుండానే ఆలయంలోకి వెళ్ళాడు. ధ్వజస్తంభం మీద ప్రణవస్వరాల్లా కదులుతున్న చిరుగంటలు... ప్రాకారాంతర్భాగంలో శుచిగా వోమూల కూచుని ఎవరో పఠిస్తున్న శివకవచం... శివుని పాదాల నలుముకుంటూ పరిసరాలను పవిత్రం చేస్తున్న నందివర్ధనం పూలవాసనలు ఆ ప్రక్కనే, మహాలింగానికి వెనుకప్రక్క శివసాన్నిధ్యంలో అజయ్యుడై జీవిస్తోన్న మార్కండేయుడు......శ్రీమన్నారాయణ ఒక్కక్షణంసేపు ప్రకృతాన్ని మర్చిపోయాడు. ఎదలో ఏదో కదిలినట్లయింది. మల్లెపువ్వు ప్రఫుల్లమైనట్లు, ఒకానొక శుభతార విచ్చుకున్నట్లు, ఒక నూత్న శిశువు జననమందినట్లు మనసులో కొన్ని అస్పష్ట భావాలు విభూతిధారణ మొనర్చుకుని, నంది పాదాలవద్ద కూర్చుని ఒకింత, ఇంటివేపు మరలబోయాడు.

"ఏం నారాయణా కులాసాగా వున్నావా?"

సైకిలుమీద ముందుపెట్టి, మొగాన విభూతిరేఖలు, మధ్యన గంధాక్షతలు, కట్టుకున్నవి ఖద్దరు బట్టలు, గుండ్రని, నవ్వుతోన్న, శుభ్రప్రదమైన మొహం, బట్టతల ఆజానుబాహు విగ్రహం.

శ్రీమన్నారాయణకు కొంచెం ఆశ్చర్యం వేసింది. ఆయనను ఎప్పుడూ తను చూసిన జ్ఞాపకంలేదు. "ఏమోమరి! తన యీ మూడు పదుల జీవితంలోనూ ఎందరెందరితోనో తను సహవాసం చేయవలసి వచ్చింది. ఎందరినో తను ఆశ్రయించవలసి వచ్చింది. ఈ శతకోటి జీవన ఘర్షణల్లోనూ, వీరితో తనకెప్పుడు
పరిచయమయిందో." అభివందనం
"కులాసాగానే వున్నాం. మీ...రూ.
అని మాటమధ్యలోనే తేల్చేశాడు.

ఆయన నిర్మలంగా నవ్వాడు. దూర
ఎక్కడో సో మబ్బుతునక జారిపోతూ
నవ్వాడు. "అవును. నీకు నేను తెలీదు.
తెలుస్తుంది! – మీ నాయనగారు
నాటికి ఇంకా నీకు ఉపనయనము
జరగలేదు. బహూ దొడ్డమనిషి.
కున్న పుల్లా చేయెత్తి నమస్కారం చే
లనిపిస్తుంది. మీ యింట్లో భోజనం,
వారాలు చేసుకుని చదువుకున్నాను.
నాయనగారు కుడ్డలిచ్చి, అడపా ద
రూపాయో, అర్ధో చేతులో పెడుత
వారు."

"అలా చేయబట్టే నాకీనాడు ఇంత

### ఘటికుడు

ఒకాయన పూలకొట్టు వా
యిలా అడిగారు.

'నేను మా ఆవిడకు క
మనస్సు చల్లబడే పూలగు
అందించాలనుకున్నా
ఇందులో ఏరకం పనికొస్తా

'ముందు మీ యిద్దరి
వచ్చిన తగాదా యేమి
చెబితే, మనస్సు యెంత
క్కిందో ఊహించుకుని,
మంట చల్లార్చేందుకు
పూలేవో ఆలోచించి, తరువా
ఎలా వాడాలో చెప్పి
ఇస్తాను' అన్నాడు పూలం
వాడు.

కళ్లజోడు సరిచేసుకు
'ఎవడ్రా నువ్వు' అనే వైఖ
చూసి ఆయన గ్రుడ్ల
చక్కాపోయాడు.

# ఆయుర్వేదౌషధములు.

శాస్త్రీయముగాను, నమ్మకముగాను తయారుచేయు సంస్థ.

# వేంకటేశ్వర ఆయుర్వేదనిలయం.

చింతలూరు.

ఆలమూరు పోస్టు ★ తూర్పుగోదావరిజిల్లా.

ఆంధ్రదేశమందంతటను బ్రాంచీలు, ఏజన్సీలు కలవు.

హైదరాబాదు బ్రాంచి : 712, సెంట్రల్ బ్యాంక్ బిల్డింగ్స్.

సికింద్రాబాదు బ్రాంచి : 7-2-148 హిస్సామ్‌గంజి పాత పోలీసుస్టేషనుఎదుట







పట్టింది," అనుకున్నాడు మనసులో శ్రీమన్నారాయణ. మళ్ళీ తనలోని బలహీనతకు అతనిమీద అతనికే కోపమొచ్చింది. "ఛా! ఛా! ఇదేమిటీ ఇలా అనుకుంటున్నాను వారి జీవితం ధన్యం చేసుకుని వారు వెళ్ళిపోయారు. వారి జీవితము, ఆ ధన్యత్వము, ఆ పవిత్రత, ఆ అదృష్టము, తనకు రమ్మన్నా రావు."

దేవాలయం ఎదురుగ్గా నిలబడి వారిద్దరూ మాట్లాడుకుంటున్నారు. ఇంకా శివమూర్తి దృగ్గోచరమౌతూ నేవున్నది. ఆ శివమూర్తిలో తన పితృపాదుల స్వరూపం గోచరించింది నారాయణకు. మనసులో నే తనను మన్నించమని వేడుకున్నాడు.

"క్షమించండి. మీ పేరూ..."

"పేరులో ఏముంది నాయనా. శంకరం అని నలుగురూ పిలుస్తుంటారు.

"అయ్యో! శంకరంగారూ. నన్ను మీరు క్షమించాలి. ఇంట్లో నా ఆడవాళ్ళు నొప్పులుపడుతున్నారు..."

"అయ్యయ్యో! ఇక్కడ నుంచున్నావేం నాయనా. పద పద నేనూ వస్తున్నాను పద. మీ నాయనగారి చలువవల్ల నేను నేర్చుకున్న ఈ వైద్యం, నిల్చిన కొమ్మకే ఉపయోగకరమైతే, అంతకన్నా కోరదగిన అదృష్టం మరొకటి లేదు."

శంకరంగారు కృతజ్ఞతను ప్రకటించుకొన్న వారు ప్రకటించుకుంటూ నేవున్నారు. అప్పటికి సూర్యుడు, చెఱువుప్రక్కడు తప్పుకోడంలో, నీరెండలో మెరిసిపోతున్న ప్రకృతి తలస్నానం చేసిన పుణ్యపురుషునిలా గోచరిస్తోంది. ఉన్నట్టుండి వెలిగిన మ్యునిసిపాలిటీ వారి ఆరిపోని దీపాలు "ధర్మమూ ఇల్లానే జ్వలిస్తుంది" అన్నట్లు వెలుగుతున్నాయి. మందమందంగా వీస్తోన్న చలిగాలికి గుమ్మాలమీద అల్లుకున్న కాగితపువ్వాలు అడపాదడపా క్రిందకు రాల్తూ "అదృష్టమూ ఇంతే" అని చెప్పక చెపుతున్నాయి.

ఎక్కడో శుక్రవారం నోము పేరంటం పాట... మెల్లగా పైకి పొంగుతోన్న జాబిల్లి నవ్వుమొహం... శ్రీమన్నారాయణలో స్పష్టాతిస్పష్టంగా సందేహావలయం. "ఆ పొరుగింటి ముసలమ్మ తను డాక్టరు దగ్గరకు వెళ్ళాననీ, ఇంకా రావడంలేదనీ, పోట్టి జాకుమనిషి అనీ విసుక్కుంటుంటుంది గామోసు! పిచ్చిది. ఇంతకూ లక్ష్మికి సుఖప్రసవమయిందా? ఏమో, ఆ ఆదిశంకరుడే వున్నాడు... తన కుటుంబం, తన నాన్నగారి కాలంలో అనుభవించిన వైభవాన్ని

మాత్రమే ఎరిగివున్న శంకరంగారు, ఈనాటి తన బీదరికాన్ని, హైన్యాన్ని చూచి, అన్యథా భావించరు కదా!"

ఇంటిముఖం ముందువరకూ వచ్చి, అక్కడ నెలకొన్న ప్రశాంతతను చూచి, ఆశ్చర్యంతో శ్రీమన్నారాయణ తనను తాను మర్చిపోయాడు. సుస్వరయుతమైన, సుమధురమైన సంగీతం వినిపించి, వినిపించి, అనాదియైన శూన్యత్వంలో అలముకున్న ప్రశాంతిలాంటి ప్రశాంతి యది.

వీళ్ళను చూడగానే లోపలవున్న ఆ ముసలమ్మ ఖల్లు ఖల్లుమని నవ్వుకుంటూ బయటికి వచ్చింది. "అదృష్టవంతుడివి బాబూ. అంతా సవ్యంగా జరిగింది. ఆ రామయ్య తండ్రి మనపాలిట వున్నాడు. బంగారు బొమ్మ. చిదిమి దీపం పెట్టుకోవచ్చు. ఆడపిల్ల అంటే లక్ష్మీప్రదం నాయనా."

ఆమె మాటలు అతనికి వినిపించడం మానివేశాయి. తనవెంట ఒక అతిథి వున్నాడన్న సంగతే మర్చిపోయాడు. సర్వప్రపంచమూ పరమేశ్వరీరూపమైన ఒక బాలికగా అతనికి కనిపించసాగింది. "లక్ష్మీ!" అంటూ ఒక వెర్రి ఆనందంలో, ఒక పిచ్చి తన్మయత్వంతో లోపలకు పరుగెత్తాడు.

లోకకళ్యాణార్థం తపస్సు చేసి చేసి, లబ్ధఫల అయి, ప్రసన్నయైన దేవతా స్వరూపంలా మంచానికి ఒక ప్రక్కగా లక్ష్మి. ఆమె గుండెల్లోకి చొచ్చుకుని, ఆమె మాతృత్వాన్ని పిలుస్తూ వెచ్చగా, తియ్యగా, కాంతిగా, అడ్డాల్లో వో బిడ్డ. ఆ బిడ్డ నవ్వుతోంది. అంతలోనే ఏడుపు. ఆ బిడ్డ కదులుతోంది. అంతలోనే నిశ్చలత. "లక్ష్మీ!" అంటూ అతను ప్రేమగా, అభిమానంగా పిలిచాడు. ఆ అలసిన కనురెప్పలు, మత్తుగా విచ్చుకొన్నవి. ఇంతలోనే, "నారాయణగారూ" అంటూ బయటినుంచి ఎవరో పిలిచారు. సాగుతూ, సాగుతూ వున్న సత్కావ్యపఠనం హఠాత్తుగా ఆగిపోయినట్లయి, అతను బయటికి రావలసివచ్చింది.

బయట అతని స్నేహితుడు బ్రహ్మవధాని. "క్షమించాలోయ్! నిన్న సాయంకాలం నువ్వడిగితే ఇయ్యలేకపోయాను. ఇప్పుడే కుబేరుడు తెచ్చి యిచ్చాడు. ఇదిగో పాతిక."

శ్రీమన్నారాయణకు అంతా ఓ కలగా వుంది. కలలో కల ఈ ప్రపంచం సమస్తమూ. తను నిన్న సాయంకాలం వెళ్ళి యాచించనివాడు లేడు. ఆ మిత్రులనుకొన్నవారు నిస్సహాయతను ప్రకటించారు. ఈ హఠాత్సంఘటన... "వద్దోయ్," అని చెప్పాలనుకొన్నాడు. మళ్ళీ బ్రహ్మవధానే "వస్తానోయ్. పనుంది," అంటూ జవాబుకైనా ఆశించకుండా, ఆ పాతిక రూపాయలూ, అతని చేతిలో పెట్టి, గుప్పిట మూసి వెళ్ళిపోయాడు.

శ్రీమన్నారాయణకు అంతా అగమ్యమై ఆ పుట్టిన బిడ్డవేపు చూసుకున్నాడు. అన్నీ తెలిసిన గవుళ్లాంటి ఏమీ తెలియని ఆ పసికందు కళ్ళుమూసుకుని నవ్వుతోంది. అప్రయత్నంగానే అతనా డబ్బును జేబులో పెట్టుకున్నాడు.

ఎక్కడో వో కోకిలమ్మ కుహూ కుహూ మంటున్నది ... జోలపాట ఒకటి జోకొడుతున్నది ... ప్రకృతి యావత్తూ ఊయెల లూగుతోన్న ఊయెలవంటి ఆ జాబిల్లి వెల్లువలో పసిపాపయై కన్నుమలపకనే పాలకోస మేడుస్తున్నది.

శ్రీమన్నారాయణకు వున్నట్టుండి శంకరంగారు జ్ఞాపకానికి వచ్చారు. "అయ్యయ్యో! ఎంతటి మూర్ఖుణ్ణయ్యాను!" అని బహుకించబడ్డాడు. "వారిని అక్కడే నిలబెట్టాను" అనుకొని వాకిట్లోకి వచ్చాడు. ఆ ముసలమ్మ ఎదురై "వెళ్ళిపోయారు నాయనా, వారు ఎంత వుండమన్నా వుండకుండా. మరోసారి వస్తారట ఇదిగో ఈ నాలుగు మాత్రలూ మాత్రం వేయమన్నారు అమ్మాయికి. ఇంక పథ్యమేమీ అక్కర లేదట. పిల్లకు కళ్యాణి అని పేరు పెట్టమన్నారు," అన్నది.

అక్కడికీ ఆ మాటలమీద నమ్మకం చాలక అతను వీధి చివరదాకా వెళ్లాడు. పైనుంచి పడుతోన్న మారేడు చెట్టునీడ, దేవతా సర్పంలా ముందుకు ప్రాకుతోంది. గోదావరి మీదనుంచి వస్తోన్న చల్లనిగాలి, జీవుడు మాయామోహితుడై ఆటలాడుకున్నట్టుగా, అటు యిటు తిరుగుతోంది. ప్రక్కనే ఈశ్వరాలయంముందు పాలవాళ్లు గోక్షీరం పితుకుతున్న చప్పుళ్ళు...

అతను ఇంటికి తిరిగివచ్చాడు. వరండాలో వో మూలగా, సమస్త వస్తు సంభారమూ పెట్టబడివుంది. "ఇదేమిటి?" అన్నాడు లోపలినుంచి వస్తున్న ముసలమ్మను ఉద్దేశించి, ఇంకా ఆశ్చర్యంలోనుంచి పూర్తిగా తేరుకోకుండానే.

"నిన్న సాహుకారుతో నువు చెప్పావుట కదూ, ఇంట్లో బియ్యం నిండుకున్నాయనీ, ఉప్పు పప్పూ అన్నీ పంపించమనీ."

"అవును. నేను వెళ్ళేసరికే చీకటిపడింది. నన్ను చూచేసరికే మొహంమాడ్చుకున్నాడు. నేను ఫలానా, ఫలానా కావాలనే సరికి జవాబే చెప్పలేదు. కొంచెంసేపు వూరుకుని "రేపొద్దున్న చూద్దాంలెండి. అన్నాడు కంటుగా."

"ఇదిగో! ఇప్పుడు స్వయానా తనే పట్టుకొచ్చాడు. నువు లేకపోవడంచూసి ఎంతగానో నొచ్చుకున్నాడు."

శ్రీమన్నారాయణకు అనిర్వచనీయమైనది అర్థమైనట్లనిపించింది. "లక్ష్మీ!" అన్నాడు ఆ పురిటిమంచం దగ్గరకు చేరి. లక్ష్మి కళ్ళలో వెలుగు, సంతృప్తి, ఏదో గర్వం. "అమ్మాయిని చూశారా?" అన్నది ఆ పసిగుడ్డును దగ్గరకు పొదువుకుంటూ. "ఎవర్ని? కళ్యాణినా? మనం దానిని చూడడమేమిటి? అదే మనని చూడాలికాని" లక్ష్మికీ మాటలు అర్థంకాలేదు. భర్త యేదో పరాచికమాడుతున్నాడనుకుని, పేలవంగా నవ్వి వూరుకొంది. ★


# తరచుగా మూత్రవిసర్జన

తరచుగా మూత్రము వెలువడుట మిక్కి
ప్రమాదకరమైనచిహ్నము. శరీరాన్ని గుల్లచేయ
సమేకాకుండా యీ వ్యాధి, తనబంధంలో చిక్కి
వారిని ఆరోజుకారోజు మృత్యువుకు ఆసన్ను
చేయును ప్రథమదశలో శారీరక మానసికశ్ర
మను యిష్టగించకుండుట, నడుములో నొప్పి
చూపు మాంద్యము, కాళ్లల్లో తిమ్మిరి, నరము
బలహీనతతో యీ వ్యాధి పొడచూపును.
లక్షణములతోకూడిన వ్యాధికి వెంటనే తగి
చికిత్స చేయించకున్నచో అధికదాహం, అక
గొంతు నోరు యెండుట, దురదలు. కాళ్ళ
పగుళ్లు యూతంతగ్గడం శరీరమంతా పోట్లు,
నొప్పులు, కంటిపొరలు, క్షయ. గడ్డలు. రా
పుండ్లు, యిట్టి భయంకర బాధాకరమైన వ్యాధు
మిన్నో సంభవింపవచ్చును.

"వీనస్‌ధారమ్" మాత్రలు వాడి, అనేక వే
మంది తమబాధల నుండివిబారణపొంది మృత
కరాళమునుండి రక్షింపబడిరి, "వీనస్ ధారమ్
శాస్త్రీయ పద్ధతులమీద, ప్రాచీన యూనానివై
విధానప్రకారం అమూల్య ఓషధుల శాకమూ
ముల, ధ్యాభావిక క్షారముల సారముతో తయ
రైనవి. "అమిత దాహం తగ్గి.... పలుమా
మూత్రవిసర్జనచేయు అవసరము, 2 లే
రోజులలోనే మీకు చాలాభాగము నివారణగు
కొద్ది రోజులలోనే మీకు పగాపికిపైగా వ్య
చేకూరినట్లనిపించును. "వీనస్ ధారమ్" క
వ్యయముతో. సుఖముగా, తేలికగా సేవి
వచ్చును. దీనికి ప్రత్యేకపథ్యము లేదు. విరా
ముతో నుండే అవసరంలేదు. రోగులు తృప్తి
మైన ఆహారము తినేందుకై రోగులు యిది
కటికంచే యెక్కువరకాల ఆహారపదార్థము
తినకొనవచ్చును వివరములు గల ఇంగ్లీషు
పత్రములు అడిగినచో ఉచితముగా పంపబడు

ధర: 50 మాత్రల సీసా రు. 6-75

ప్యాకింగు పోస్టేజి ఉచితము.

లభించు స్థలము:

VenusResearch Laboratory (A.P.
P. O Box No. 587, Calcut